# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 05 మే 2023


## రంగయ్య తీవ్ర అస్వస్థత

### హైదరాబాదుకు తరలింపు

**పులివెందుల, మే 4, ప్రభాతవార్త :**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. రంగన్నకు అస్మా, వయసు పైబడటం, తదితర కారణాలతో అనారోగ్యం పాలయ్యాడు. ఈ మధ్యకాలంలో ఆరోగ్యం క్షీణించడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్‌కు తలరించారు. అక్కడ కూడా ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు రాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజున నిందితులు లోపలికి వచ్చిన విషయంలో రంగన్న ప్రధాన సాక్షిగా ఉన్నాడు. దీంతో రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఈ కేసులో ఎటువంటి మలుపులు రావడానికి కారణం అవుతుందోనన్న సందేహాలు వినిపిస్తున్నాయి.

## అన్నమయ్య జిల్లాలో కార్యకర్తల నియామకం కోసం దరఖాస్తులు

**రాయచోటి, మే 4 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా యందలి వివిధ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట పరిదిలో ఖాళీగా యున్నటువంటి కార్యకర్తలు (14) సహాయకురాలు (53) మరియు మినీ అంగన్వాడీ కార్యకర్తలు (13) పోస్టుల భర్తీ కొరకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము నియామకపు ప్రక్రియ నిర్వహించబడును. ఈ పోస్టుల ఖాళీల వివరములు, మరియు అర్హతా ప్రామాణికముల వివరములు మరియు నిర్ణీత దరఖాస్తు ఫారమును అభివృద్ధి పథక అధికారిణి వారి కార్యాలయము నుండి పొందగలరు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమగు ధృవీకరణ పత్రముల నకలులతో సంబంధిత శిశు అభివృద్ధి పథక అధికారిణి వారి కార్యాలయములో 11/05/2023. వ తేది సాయంత్రం 5 గం.ల లోపు ఇచ్చి తగు రశీదును పొందవలయును.పై ప్రకటనను ఎటువంటి కారణములు లేకనే రద్దు పరచుటకుగాని, వాయిదా వేయుటకు గాని జిల్లా కలెక్టర్, అధ్యక్షులు, జిల్లా స్థాయి ఎంపిక కమిటీ, అన్నమయ్య జిల్లా, రాయచోటి వారికి సర్వ హక్కులు కలవు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అములపై కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి

### అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి : కలెక్టర్ విజయ్ రామరాజు

**కడప, మే 4 ప్రభాతవార్త :**

జిల్లాలో రీసర్వే, భూ సేకరణ పనులతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రీసర్వే, జాతీయ రహదారుల కోసం భూ సేకరణ, హౌసింగ్, రెవెన్యూ, వ్యవసాయ అనుబంధ రంగాలు, పిఆర్ అండ్ ఆర్ డి, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి.. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా సంబందిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు నిబద్ధత, బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు.




ఉపాధి హామీ పథకంలో కూలీలకు సకాలంలో బిల్లులు అందేలా.. సచివాలయ బిల్డింగులు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పంటలను ఈ- క్రాపింగ్ నమోదు తప్పక చేయించాలన్నారు. ఇంకా వివిధ ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చీఫ్ సెక్రటరీ జిల్లాల కలెక్టర్ లు, జెసిలు, జిల్లా అధికారులకు దిశ నిర్దేశించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సూచనలు, ఆదేశాల మేరకు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు.. ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలని ఆదేశించారు. జిల్లాలో రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని, ఎక్కడ పెండింగ్ లేకుండా స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, భూ రికార్డుల స్వచ్ఛీకరణ పనులను అన్ని జిల్లాల్లో వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ కోసం చేపడుతున్న భూ సేకరణ, పరిహారం ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో.. తాగునీటి అవసరాలకు ఎలాంటి కొరత లేకుండా మంచినీటి పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పశు సంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ పెంపుదల, వేసవిలో సంక్రమించే సీజనల్ వ్యాధుల నుండి పశు పక్షాదులను కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. పశు వైద్య కేంద్రాల్లో వసతులను మెరుగు పరచాలన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ, తాగునీటి సదుపాయం కల్పించడంలో అటవీ శాఖ, డ్వామా శాఖల పరిధిలో చేపట్టాల్సిన చర్యలను పటిష్టంగా చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్.బి.కె, హెల్త్ క్లినిక్ లు స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అన్ని అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో.. డ్వామా, డిఆర్డీఏ, ల్యాండ్ సర్వే, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, సంక్షేమ, సర్వే, ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం భూ సేకరణ పక్రియ నిర్ణత గడువు కల్లా పూర్తి కావాలి

### సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్

**రాయచోటి, మే 4 ప్రభాతవార్త :**

వచ్చే వారం కల్లా ఎత్తిపోతల పథకం (లిఫ్ట్ స్కీం) భూ సేకరణ ప్రక్రియ పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎత్తిపోతల పథకం, ముదివేడు బ్యాలెన్స్ రిజర్వాయర్, తదితర ప్రాజెక్టుల భూసేకరణ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ఆగస్టు మాసంలో కురిసే వర్షాలకు శ్రీనివాస్ రిజర్వాయర్ నీటితో నింపుదామని, ఆలోగా పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. శ్రీనివాస్ రిజర్వాయర్ పెండింగ్ బిల్లులు ఏమైనా ఉన్నాయా వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జరికోన ప్రాజెక్ట్ సంబంధించి భూ సేకరణలో భాగంగా శెట్టిపల్లి, దేవపట్ల గ్రామాలలో ల్యాండ్ అక్వేషన్స్ గురువారం కల్లా అవార్డు కావాలని ఆర్ డిఓను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ఎత్తిపోతల పథకాలకు సంబంధించి వచ్చేవారం కల్లా ఫైనల్ ఆర్ అండ్ ఆర్ పూర్తి కావాలన్నారు. పెండింగ్ లేకుండా వచ్చే గురువారం నాటికి అవార్డు పూర్తి కావాలన్నారు. లక్కిరెడ్డిపల్లి లిఫ్ట్ స్కీమ్ సంబంధించి ఫారం సి, ఆర్ అండ్ ఆర్ వచ్చే గురువారం పూర్తి కావాలని తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల ఆఖరిలోగా రెవిన్యూ పరంగా భూసేకరణ ప్రక్రియలు పనులన్నీ పూర్తి చేసి అప్లోడ్ చేయాలన్నారు.



ముదివీడు బ్యాలెన్స్ రిజర్వాయర్ సంబంధించి కురబలకోటలో పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేయలన్నారు. జిఎన్ఎస్ఎస్ నుంచి హెచ్ఎన్ఎస్ఎస్ ల్యాండ్ అక్వేషన్స్ ఎన్ని గ్రామాలు చేశారు, ఇంకా ఎంత పెండింగ్ ఉంది అడిగి తెలుసుకుని ఇంకా ఏడు గ్రామాలలో భూసేకరణ చేయాల్సిందని, ఆ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వచ్చే వర్షానికి పింఛ ప్రాజెక్టులో నీటిని నిల్వ ఉంచేందుకు రిటర్నింగ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి ప్రాజెక్టులో పనులు పురోగతిపై తెలియజేయాలన్నారు. అలాగే అన్నమయ్య డ్యాం గురించి సంబంధించిన ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కిరణ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఇంజనీరింగ్ కోర్సుల్లో మార్పులు

### సమాజానికి ఏమి చేశామో ఆలోచించాలి - జన్మభూమి మూలాలు విస్మరించరాదు

### జెఎన్‌టియు అనంతపురం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.రంగజనార్ధన




అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్‌డేలో మాట్లాడుతున్న జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ రంగజనార్ధన, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థినికి పట్టా అందజేస్తున్న వైస్ ఛాన్సలర్ డాక్టర్ రంగజనార్ధన, ఎఐటిఎస్ అధినేత గంగిరెడ్డి, గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

**రాజంపేట అర్బన్, మే 4 ప్రభాతవార్త**

మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో కూడా విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థుల్లో కూడా మార్పు రావాలని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త కోర్సుల్లో కూడా చేరి ఉద్యోగ అవకాశాలు పొందాలని అనంతపురం జెఎన్‌టియు అనంతపురం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.రంగజనార్ధన పేర్కొన్నారు. గురువారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్‌డేలో వైస్ ఛాన్సలర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజనీరింగ్ విద్యలో వస్తున్న మార్పులను నిషితంగా గమనిస్తూ విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి జన్మభూమి మూలాలను మరచిపోకూడదని హితవు పలికారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు, చదువుకున్న విద్యా సంస్థల పేరు ప్రతిష్ఠలు ఇనుమడింపజేసేలా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అదే సమయంలో సామాజిక బాధ్యత మరువకూడదన్నారు. ముఖ్యంగా దేశానికి మన మేమిచ్చామని గుర్తు చేసుకోవాలన్నారు. ఇతర దేశాలకు వెళ్లిన ఇక్కడి మూలాలు మరచిపోకూడదని, ఎప్పుడైనా దేశం కోసం తాము ఏదోకటి చేసి రుణం తీర్చుకోవాలని వైస్ ఛాన్సలర్ అన్నారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యాబోధన ఎంతో నాణ్యతగా ఉందని, ముఖ్యంగా మంచి క్రమశిక్షణ ఉందని కొనియాడారు. యాజమాన్యం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను, మౌళిక సదుపాయాల పట్ల అభినందించారు. అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విలువలను బట్టి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. అపజయాలు ఎదురైనప్పుడు ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి, యూనివర్శిటి నామిని డాక్టర్ ఎన్‌సి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం.మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నయనానందకరం.. లక్ష్మీ నరసింహుని కల్యాణం..

### - కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, మే 4, ప్రభాతవార్త:**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని మర్రిచెట్టు క్రాస్ వద్ద వెలసిన శ్రీలక్ష్మి నరసింహుని ఆలయంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీ నరసింహుని కల్యాణం గురువారం నయనానందకరంగా, వైభవంగా జరిగింది. అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, రామాపురం ఏపీవో సురేంద్రనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవ కార్యక్రమానికి రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు. వందలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. కుర్నూతల అగ్రహారానికి చెందిన వెంకట నారాయణశాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామి



వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ పురవీధులలో బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పరిపాలన నొక్కుడు, బాదుడు తప్ప అభివృద్ధి శూన్యం

### ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

**సంబేపల్లె, మే 4, ప్రభాతవార్త:**

రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలనలో బటన్ నొక్కుడు ప్రజలపై బాదుడు తప్ప అభివృద్ధి శూన్యమని రాయచోటి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం మోటకట్ల పంచాయతీ రోడ్డు వారి పల్లి చెరువు కిందపల్లె యానం వాళ్లపల్లెలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమం మండల నాయకులతో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యలు ఆ గ్రామ ప్రజలు రమేష్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక వైపు బటన్ నొక్కుతూ మరో వైపు పన్నులు, ఛార్జిల బాదుడు ఇలా జగన్ పాలన ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో లాక్కుంటున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, పరిశ్రమలు రాక ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వంట గ్యాస్, డీజిల్, పెట్రోలు, బస్ ఛార్జిలు భారాన్ని తగ్గిస్తే ప్రజలకు ప్రయోజనం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా



ఉండాలన్నా ప్రజలపై భారం తగ్గాలన్నా, అవినీతి, అరాచక పాలన పోవాలన్నా రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిన్నరెడ్డి యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, గోపినాథ్‌రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు సహదేవ, మాజీ సర్పంచ్ శివప్రసాద్‌రెడ్డి, మహాదేవపల్లి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాటమరాజు, మాజీ సర్పంచ్ శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ మునాఫ్, తెలుగు యువత హరి యాదవ్, సుబ్బరాజు యాదవ్, బయ్యారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఖాదర్ హుసేన్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## సుండుపల్లి పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు



**సుండుపల్లి, మే 4ప్రభాతవార్త:**

సుండుపల్లి పోలీసు స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా అన్నమయ్య జిల్లా బాధ్యతలు చేపట్టినందున పోలీసు స్టేషన్‌ను సాధారణ తనిఖీ చేపట్టామన్నారు. మద్యం, నాటుసారా, కర్నాటక టెట్రా పాకెట్, ప్రభుత్వ మద్యం దుకాణంలో ఎక్కువమొత్తంలో రవాణా చేయూడదని అలా చేసిన యడల కేసులు, శిక్షణలు ఉంటాయన్నారు. కర్నాటక ఎన్నికల నేపథ్యంలో ప్రవాసాంధ్రులు ఓటు హక్కు కలిగిన వారికి కలిగిన వారికి డబ్బు పంపిణీ చేయూడదన్నారు. అలా చేస్తుంటే సమాచారం ఇవ్వాలని, కర్నాటక ఎన్నికల నిఫద్యంలో అన్నమయ్య జిల్లా హద్దుల్లో 11 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సందర్శన జరిగిందన్నారు. మండలంలోని పరిస్థితులపై ఆరా తీశామన్నారు. రాబోవు రోజులలో మండల సమస్యలపై దృష్టి పెట్టి తిరిగి సందర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌తో ఎమ్మెల్యే మేడా భేటీ

### పోలిలో నిర్వాసితుల లేఅవుట్‌పై చర్చించిన ఎమ్మెల్యే

**రాజంపేట అర్బన్, మే 4 ప్రభాతవార్త**

మండలంలోని పోలి గ్రామ సమీపంలో సోమశిల ముంపు నిర్వాసితులకు లేఅవుట్ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌తో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి చర్చించారు. గత 4 నెలలుగా నిర్వాసితులకు ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు వేసిన లేఅవుట్ వివాదంగా మారిన విషయం తెలిసిందే. ఎలాంటి అనుమతులు లేకుండా లేఅవుట్‌ను ఏర్పాటు చయడం అనధికారికంగా కొండలను పిండిచేసి రహదారి నిర్మించడం లాంటి సంఘటనల నేపథ్యంలో ఓ విఆర్‌ను కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. అప్పటి ఆర్‌డిఒ కోదండ రామిరెడ్డికి, తహశీల్దారుకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అనంతరం జరిగిన పరిణామాల అనంతరం లేఅవుట్ పరిసరాల్లోనే కేంద్రియ విద్యాలయానికి 7.21 ఎకరాల భూమిని కేటాయించారు. అయితే లేఅవుట్ ఏర్పాటు మరుగున పడింది. దీనికితోడు ఒకరు కోర్టుకు కూడా వెళ్లి ఉన్నారు. ప్రస్తుత రెవెన్యూ నిబంధనల ప్రకారం ఒక్కో లబ్ది దారునికి 1.50 సెంట్లు మాత్రమే స్థలాన్ని మంజూరు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న లేఅవుట్‌లను కడా ఒకటిన్నర సెంటు మాత్రమే పక్కా ఇళ్ల నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయిస్తున్నాను. అయితే ఓలి లేఅవుట్‌లో సోమశిల ముంపు నిర్వాసితులకు ఒక్కొక్కరికి 5 సెంట్లు ఇచ్చేలా లేఅవుట్ ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో నిర్వాసితుల సమస్యలను ఎమ్మెల్యే వివరించి పునరావాస కాలనిగా ఇంటిస్థలం కేటాయింపులో ఉదారంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి ఛైర్మన్ పోలి సుబ్బారెడ్డి కూడా వెళ్లారు.

## భువనగిరిపల్లెలో వైభవంగా నృశింహ జయంతి

**రాజంపేట అర్బన్, మే 4**

**ప్రభాతవార్త**



రాజంపేట పట్టణం భువనగిరి పల్లె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురు వారం నృశింహ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నృశింహ జయంతి వేడుకల్లో భాగంగా అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామికి వెండి కవచదారణ చేశారు. అనంతరం గ్రామ పుర వీధుల్లో బిందెసేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు దూలేపాటి క్రిష్ణ బిందెసేవలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి లక్ష్మీనరసింహ స్వామి హనుమ వాహనంపై విహరించారు. గ్రామోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మన్నేరు లక్ష్మీనరసయ్య, పూల హరిప్రసాద్, కొమ్మూరు సుబ్బనరసయ్య, కావేరిగారి వెంకటరమణ, కంబాయి గారి సుబ్బనరసింహులు, నామాల

## గృహ నిర్మాణ లక్ష్యాలను సాధించాలి

### కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.ఎస్. జవహర్ రెడ్డి ఆదేశాలు

**రాయచోటి, మే 4 ప్రభాతవార్త :**

గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి వివిధ అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రెవెన్యూ అంశాలలో భాగంగా జగనన్న భూహక్కు- భూరక్ష రీ సర్వే ప్రగతి, రాష్ట్రంలో చేపట్టిన జాతీయ రహదారులు, పర్యాటక ప్రాజెక్టులకు భూసేకరణ, గృహ నిర్మాణం, వ్యవసాయం, అనుబంధ రంగాలు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి తదితరాలలో జిల్లాల వారీగా కలెక్టర్లతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీక్షించి సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేయనున్న 4జి టవర్స్ కు సంబంధించి కంబైన్డ్ సర్వే ఎంత పూర్తి చేశారు, ఎన్ని టవర్స్ ప్రతిపాదించారు, ఎన్ని సైట్లు స్వాధీనం చేశారు, ఇంకనూ మిగిలినవి ఎన్ని, ఆర్ఓఎఫ్ఆర్ సమస్యలు తదితరాలలో అధికారులను వివరాలను అడిగి తెలుసుకుని తగు సూచనలు జారీ చేశారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి రెండు పర్యాటక ప్రాజెక్టులకు అలియనేషన్ ప్రతిపాదనలు, ఒక ప్రాజెక్టుకు అడ్వాన్స్ పొజిషన్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని వీటికి సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ కార్యచరణ ప్రణాళికలు రూపొందించి సమర్పించాలని టూరిజం అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణ లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ పీడిని ఆదేశించారు. జగనన్న లేఔట్ కాలనీలలో



మౌలిక వసతుల కల్పనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. జగనన్న భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే పూర్తి చేసిన గ్రామాలలో నిర్దేశిత లక్ష్యం మేరకు హద్దురాళ్ళను పాతించాలన్నారు. జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ కూడా త్వరగా పూర్తిచేయాలన్నారు. ఆర్బికేల పరిధిలో డ్రోన్ పైలెట్ కొరకు చదువుకున్న గ్రామీణ యువతను గుర్తించాలని వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. వైయస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా ప్రతి ఆర్బికే పరిధిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైయస్సార్ చేయూత కింద పశువుల యూనిట్ల మంజూరు, జగనన్న పాల వెల్లువ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ఉపాధి హామీ పథకం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రగతిని సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయేస్సే జగనన్న ధ్యేయం

### సంక్షేమ పథకాలుతోనే పేదల అభ్యున్నతి - ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి, మే 4 ప్రభాతవార్త :**

సంక్షేమ పథకాలుతోనే పేదల అభివృద్ధి జరుగుతుందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి మున్సిపాలిటీ లోని 32 వ వార్డు 23 వ సచివాలయం పాత రాయచోటిలో ఉదయం 6 గంటలకే కార్యక్రమాన్ని ప్రారంభించి, జెండా మాను వీధి, అయ్యప్ప స్వామి వీధి, ఫిల్టర్ వీధి, శివాలయం వీధి, బోయ వీధి, కోనేటిగడ్డ వీధులలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.తొలుత పాత రాయచోటి శివాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వీధులలోని ప్రతి ఇంటి గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలు కరిస్తూ, సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలనడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడంలేదని దృష్టికి తీసుకొచ్చినవారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు.వీధులలో నెలకొన్న సనస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు.సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన గుతోందన్నారు.ఎన్నికలలోనూ, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష,జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, స్థానిక కౌన్సిలర్ గువ్వల లక్ష్మిదేవి, వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,ఆసీఫ్ అలీఖాన్,గౌస్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్,షబ్బీర్, రియాజ్ , రియాజుర్ రెహమాన్, అల్తాఫ్, జానం రవీంద్ర యాదవ్, ఈశ్వర్ ప్రసాద్, అన్నా సలీం,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, రాజగోపాల్ రెడ్డి, కొత్తిమీర ప్రసాద్, విక్కీ దేవేంద్ర, డీలర్ శ్రీను, యుగంధర్,రెడ్డి ఆంజనేయులు, నాగ సుబ్బయ్య, జగన్, అటుకులు సుధాకర, రాజేష్, అల్తాఫ్. అన్నయ్య,వెంకటేష్, శివాంజనేయులు రెడ్డయ్య, జగదీష్ ,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె నగరవనం సుందరంగా తీర్చిదిద్దాలి

## అటవీశాఖ అడిషనల్ పిసిసిఎఫ్ బికెసింగ్



మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :

మదనపల్లె నగరవనాన్ని సుంద రంగా తీర్చిదిద్దాలని అడిషనల్ పిసి సిఎఫ్ బికెసింగ్ అటవీశాఖ అధికారు లను ఆదేశించారు. గురువారం మదనపల్లె-పుంగనూరు రోడ్డులోని మాదినికొండ రిజర్వులో అభివృద్ధి చేస్తున్న నగరవనాన్ని సిసిఎఫ్ నాగేశ్వర్‌తో కలసి ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు నగరవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నగరవనాన్ని సుందరంగా తీర్చిదిద్దేం దుకు తీసుకోవాల్సిన చర్యల పై సిబ్బందికి పలుసూచనలు చేశారు. అటవీప్రాంత సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై కూడా సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు అటవీసంపదను ఉత్పత్తి చేయాలన్నారు. అడవులు సంరక్షించినపుడే పర్యావరణం పెంపొందితుందన్నారు. వృక్ష సంపద అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఫారెస్టు అధికారి వివేక్, పీలేరు ఫ్లైయింగ్ స్క్వాడ్ డిఎఫ్‌ఓ ఆశాకిరణ్, రైల్వేకోడూరు సబ్‌డిఎఫ్‌ఓ అనురాగ్‌మీన, మదనపల్లె రెయింజ్ ఆఫీసర్ మదన్‌మోహన్‌రెడ్డి, డిఆర్‌ఓలు మధుసూదన్, ఎఫ్‌బిఓ ప్రకాష్, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

# డ్రోన్ ఫ్లైయిత్ పట్టణంలో భూ సర్వే

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :

డ్రోన్ ఫ్లైయితో పట్టణంలో జగనన్న శాశ్విత భూహక్కు, భూరక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని బిటి కళాశాల మైదానం లో డ్రోన్ ఫ్లై కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధి లోని 35వార్డుల్లో 14 కిలోమీటర్ల 46స్కొయిర్ మీటర్ల భూ సర్వేను డ్రోన్ ఫ్లైయిత్ చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు రోజులు పాటు కార్యక్రమంతో భూ సర్వే అధికారులు భూమి గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నతాశయంతో భూ సమస్య పరిష్కారం కోసం మీ భూమి మా హామీ అన్న కార్యక్రమం పేరుతో సర్వే కార్యక్రమం చేపడుతున్నా రన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకా వెంకటా చలపతి, నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, ఇన్‌చార్జ్ టిపిఓ పూర్ణ చంద్ర, కౌన్సిలర్లు, భూసర్వే అధికారులు పాల్గొన్నారు.

# పనులు చేయండి లేదా తప్పుకోండి

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా

రామసముద్రం, మే 4 ప్రభాతవార్త :



మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు సమస్యలను తీసుకువస్తే ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అలా చేయని వారు మండలాన్ని వీడి వెళ్ళాలని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి రామచంద్రారెడ్డి పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మాట్లాడుతూ తహశీల్దార్ విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, తాము, పలు రెవెన్యూ సమసప్యలు, తహశీ ల్దార్ దృష్టికి తీసుకెళ్ళినాసర్వరమే స్పందించం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. హార్టికల్చర్, సిరికల్చర్ హెల్త్ డిపార్ట్‌మెంటు, రోడ్డు రవాణా, ఐసిడిఎస్, విద్యాశాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ప్రతినిధులు సభాముఖంగా ఆరోపించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సిడిపిఓకు మోమోలు అందించాలని ఎంపిడిఓకు సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్తాయిల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయానలి అలా కాకుండా బేషజాలకు పోతే, ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

# క్షయ నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి

## డాక్టర్ డేనియల్ ఫ్రాంక్లిన్

మదనపల్లెక్రైం, మే 4 ప్రభాతవార్త :

క్షయ రహిత పంచాయితీల స్థాపనకు వైద్యసిబ్బంది చొరవ చూపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ డేనియల్‌ఫ్రాంక్లిన్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో టీబి సెంటర్, సిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు నేషనల్ టీబి ఎలిమినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డేనియల్‌ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ క్షయరహిత పంచాయతీల స్థాపనకు వైద్యసిబ్బంది కృషి చేయాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు పాటు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. 2025నాటికి క్షయ రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా వైద్యసిబ్బంది పనిచేయాలన్నారు. రోగి వివరాలు, రికవరి, మరణలు సంఖ్య ఇతర వివరాలను ఎప్పటికప్పుడు టీబి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. దీంతో వ్యాధి అదుపులోకి వస్తుందన్నానరు. దీంతో పాటు హెచ్‌ఐవిపై కూడా అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ డేనియల్‌ఫ్రాంక్లిన్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబి సిబ్బంది ప్రభాకర్, డయాలసిస్ సుశీల, వనజ, జ్ఞానతిలగం పాల్గొన్నారు.

# గుండెపోటుతో వృద్దురాలు మృతి

మదనపల్లెక్రైం, మే 4 ప్రభాతవార్త :

గుండెపోటుతో మృద్దురాలు మృతి చెందిన సంఘటన గురువారం మదనపల్లెలో జరిగింది. వివరాలిలావున్నాయి. సత్యసాయిజిల్లా నంబులపూలకుంట మండలం తిమ్మమ్మమర్రిమాను గ్రామానికి చెందిన గంగులమ్మ(72) కూలిపనులు చేస్తుండేది. ఈమెకు దృష్టిలోపంతో బాదపడుతుండేది. ఓ ప్రైవేటు కంటి ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకొని కంటి ఆపరేషన్ కోసం గురువారం ఉచిత ఆపరేషన్ చేయడానికి అన్ని సిద్దం చేస్తుండగా గంగులమ్మ ఒక్కసారిగా కుప్పకూలింది. గమనించిన స్థానికులు అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరించారు. అక్కడ వైద్యులు పరీక్షించి గుండెపోటులో మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది మృతదేహాన్ని తీసుకెళ్లి మార్చురీలో ఉంచారు. ఈ ఘటనపై గంగులమ్మ కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఆసుపత్రికి చేరుకొని బోరున విలపించారు. ఈ మేరకు పోలీసులు విచారిస్తున్న తాలూకా పోలీసులు తెలిపారు.

# షాదీమహల్ నిర్మాణానికి స్థల పరిశీలన



పీలేరు, మే 4 ప్రభాతవార్తః

పీలేరు పట్టణంలో ముస్లిం మైనారిటీ ల కొరకు షాదీమహల్ నిర్మాణానికి స్థలం పరిశీలించి ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారులు గురువారం పరిశీలించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ముఖేష్, హాసీనా, సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, మాజీ సర్పంచి హుమయూన్, ఈవో ప్రసాద్‌రెడ్డి, జిల్లా జాయింట్ సె క్రటరీ గడిబాషా, మున్నీర్, వార్డు మెంబరు హబీబ్, మగ్బుల్ బాషా, హరి ప్రసాద్‌రెడ్డి, జిలాని పాల్గొనా న్నరు.

# ఆలయ నిర్మాణానికి ఎంపీ విరాళం



పీలేరు, మే 4 ప్రభాతవార్తః

ముదుపులవేముల పంచాయతీ రాయలవారిపల్లెలో నూతనంగా నిర్మి స్తున్న శ్రీమూలస్థానమ్మ శ్రీఅంకా ళమ్మ ఆలయ నిర్మాణానికి రాజం పేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి రూ.2లక్షలు విరాళంను గ్రామస్తులకు అందజేశారు.

# 7 వ తేదీ ఆర్టీసీ స్థలాల లీజుపై కలికిరి బస్‌స్టేషన్‌లో సమావేశం

పీలేరు, మే 4 ప్రభాతవార్తః

కలికిరి ఆర్టీసీ బస్టాండులో 7వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు సమావేశం జరుగుతుందని పీలేరు డిపో మేనేజరు బండ్ల కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్నమయ్య జిల్లా ప్రజారవాణశాఖ అధికారి రాము, రమేష్ బాబు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్‌మేనేజరు (కమర్షియల్) కడప హాజరవు తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశంలో ఓఎస్ (ఓపెన్‌స్పేస్) 15 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడానికి సంబంధించిన అంశాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వ్యాపారస్తులకు వివరిస్తారని డీఎం పేర్కొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక..

కడప వైద్యవిభాగం, మే 4, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి గోసాల దేవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతమ్మ ఆధ్వర్యంలో గురువారం రాజంపేట డీఎస్పీ చైతన్యను మధ్యాహ్నం పుష్పగుచ్ఛమిచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలైన బడుగు, బలహీన వర్గాల వారు ఎక్కువగా ఉన్నారు. వారిపై దాడులు, భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అవసరమైతే అవి మీ దగ్గరికి తీసుకొస్తామని మీరే న్యాయం చేయాలని అడగగా డీఎస్పీ స్పందించి ఎప్పుడైనా రండి పేద వారికి మేము అందుబాటులో ఉంటామని మా పోలీసు శాఖ కూడా ఎప్పుడు అందుబాటులో ఉంటుందని హామీ ఇవ్వడం జరి గింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పుల్లంపేట మండలాధ్యక్షులు సిగమాల రమేష్, మల్లికార్జున, అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# తపస్య యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండు

పీలేరు, మే 4 ప్రభాతవార్తః

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తపస్య యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదుచేయాలని సీఐ మోహన్‌రెడ్డి గారికి ఫిర్యాదుచేశారు. వారు మాట్లాడుతూ పట్టణంలో గౌతం ఇంగ్లీషుమీడియం పాఠశాల పేరుతో ప్రభుత్వ గుర్తింపు పొంది ఉన్న దానిని పక్కన పెట్టి ప్రభుత్వ గుర్తింపు లేని తపస్య ఇంటర్నేషనల్ స్కూల పేరుతో కరపత్రాలను తల్లిదండ్రులకు అందించి ఆకర్షిస్తున్న యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదుచేయాలని ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలో అడ్మిషన్లు నిలుపుదల చేయాలని ప్రజా సంఘాలు డిమాండు చేశా రు. ఈవిషయంపై జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అదికారులు పోలీసు అధికారులు విచారణ జరిపి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

పీలేరు, మే 4 ప్రభాతవార్తః

2023-24 విద్యాసంవత్సరానికి ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 2023-24 సంవత్సరానికి మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కష్ణమూర్తి తెలిపారు. కళాశాల బీఏ (హెచ్‌ఈపీ), బీకాం జనరల్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్లు, బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(బీజడ్‌సీ) కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇంటర్ పాసైన విద్యార్తులు తమయొక్క టీసీ, ఎస్ఎస్‌సీ మార్కులజాబితాలో ఇంటరె న్టట్ ఇంటర్మీడియట్ మార్కులిస్టు అందజేసి ప్రవేశం పొందవచ్చునన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబరు 9440080402ను సం ప్రదించాలన్నారు.

# 500లీటర్ల సారా ఊట ధ్వంసం కేసు నమోదు

కేవి.పల్లె, మే 4

ప్రభాతవార్తః



ఎస్‌ఈబీ అడిషినల్ ఎస్‌పీ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు పీలేరు ఎస్‌ఈబీ సిబ్బంది కేవి.పల్లె పోలీసులు, రాయచోటి డీటీఎఫ్ సిబ ంది కలిసి మండలంలోని జిల్లేళ్లమంద తాండా గ్రామానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించగా సుమారు 500లీటర్ల నాటుసారా ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈదాడులలో పీలేరు ఎస్‌ఈబీ సీఐ గురుప్రసాద్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురి జూదరలు అరెస్టు

మదనపల్లెక్రైం, మే 4 ప్రభాతవార్త :

పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారినుంచి 9,260 నగాదు స్వాధీనం చేసుకొన్నట్లు రెండవప ట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. మదనపనల్లె పట్టణంలోని చీకిలగుట్టలో గురువారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో పట్టుబడిన ఐదుగురిని అరెస్టు చేసి వారినుంచి నగదు స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ లోకేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛనర్లు 20 లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

దువ్వూరు, మే 4, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లందరూ 2022-23 సంవత్సరానికి గాను ఇంత వరకు లైఫ్ సర్టిఫికెట్లు, ఈకేవైసీ ఇవ్వని వారు పాత పద్ధతితో ఏబీసీ ద్వారా ఈనెల 20వ తేదీ లోపు వారి వారి సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో అందజేయాలని మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. సబ్ ట్రెజరీ కార్యాలయంలో అందజేయని వారికి పింఛన్లు మంజూరు కావని కావునా ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు ఈనెల 15వ తేదీన దువ్వూరులో పెన్షనర్ల సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలి

గోపవరం,మే 4 ప్రభాతవార్త;



అభివృద్ధిపై అదికారులు ప్రత్యేక శ్రద్ద వహించాల్సిన అవసరం ఉందని ఎమ్ఎస్‌ఓ నాగరాజు, ఎంపిడిఓ హరినారాయణలు సంయుక్తంగా పేర్కొన్నారు. స్దానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణావిషయంలో ప్రత్యేక శ్రద్ద వహించాలని సంబందిత అదికారులను ఆదేశిం చారు. ఎస్‌డిసి, కళ్యాణమస్తు, నాడు నేడు పథకాలపై చర్చించారు. అనంతరం ఆయా గ్రామా లలో జరిగే అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖా ఏఈ రామకృష్ణ, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బా రావు, నిఖిత, ఆయా శాఖాదికారులు సిబ్బంది

# అంగరంగ వైభవంగా నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

గోపవరం,మే 4 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారి పల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనర సింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో బాగంగా రెండవ రోజు బుదవారం అంగరంగ వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించడం జరిగింది. సమీస గ్రామాల నుంచి అదిక శాతం భక్తులు పాల్గొన్నారు. కన్నుల పండుగగా స్వామికి అలంకరణలు ఏర్పాటు చేసారు.హాజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాలను అంద చేసారు. ఈ కార్యక్రమాన్ని ఆ గ్రామ పెద్దలు సమైఖ్యంగా,భక్తి శ్రద్దలతో నిర్వహిస్తోన్నారు.

# లారీ డ్రైవర్‌ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మే 4 ప్రభాతవార్త :

ఓ లారీడ్రైవర్ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. ములకల చెరువు మండలం పర్తికోట పంచాయతీ ఆవులవారిపల్లెకు చెందిన విశ్వనాథ్‌రెడ్డి లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. కాగా గురువారం కుటుంబసమస్యలపై భార్య ధనలక్ష్మితో గొడవపడ్డారు. దీంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు 108లో బాధితున్ని జిల్లా ఆసపత్రికి తరలించారు.

# గిరిపుత్రులకు భూ పంపిణీ చేయాలి

మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :

గిరుపుత్రులకు ప్రభుత్వం మిగులు భూములను పంపిణీ చేయాలని బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రిష్ణప్ప డిమాండ్ చేశారు. గురువారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామం అడ్డకొండ ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 347, 48లో ఉన్న ప్రభుత్వ భూమిలో గిరిజన యానాదులకు 8వ విడత కింద భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గిరిపుత్రులకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దన్న, కాటయ్య, కిషోర్, గోపాల్, వెంకటేష్, శివమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు మే 4, ప్రభాతవార్త

మండలంలోని నాగులపల్లె, ఖాదరపల్లి, ఎదురూరు, సోమాపురం, మడూరు గ్రామపంచాయతీ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్ట్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ,ఆరు తేదీలలో దరఖాస్తుల స్వీకరణ, ఏడవ తేది దరఖాస్తుల పరిశీలన, 8, 9వ తేదీలలో ఎంపిక ప్రక్రియ, పదవ తేదీ తుది ఎంపిక అనంతరం ఎంపికైన అభ్యర్థులకు 11వ తేదీ నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా గ్రామాలలోని అర్హులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# అన్నదానం..

కడప కార్పొరేషన్, మే 4, ప్రభాతవార్త:



అన్ని దానాల కన్నా అన్నదానం మహా పుణ్య కార్యమని 22వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి ఈటె రామచంద్రయ్య అన్నారు. గురువారం బోలా పద్మావతి 2వ వర్ధంతి సందర్భంగా బోలా జయరాం, బోలా చక్రధర్‌ల ఆధ్వర్యంలో కడపలోని ప్రధాన కూడళ్లలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఈటె రామచంద్రయ్య మాట్లాడుతూ బోలా పద్మావతి 1987 నుంచి 2021 వరకు వైఎస్ఆర్ కుటుంబంతో పాటుగా ప్రజా సేవ చేశారన్నారు. మూడు పర్యా యాలు కౌన్సిలర్‌గాను, మరో మూడు పర్యాయాలు కార్పొరేటర్‌గాను, ప్రజా సేవ చేసిందని తెలిపారు. కడప మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ కూడా పని చేశారని గుర్తు చేశారు. ఆమె సేవలను గుర్తించి ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిల సమిష్టి నిర్ణయంతో మా కాలనీకి బోలా పద్మావతి కాలనీగా నామకరణం చేశారన్నారు.

# వైభవంగా పెంచల లక్ష్మీ నరసింహస్వామి, నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

కడప వైద్యవిభాగం, మే 4, ప్రభాతవార్త:



కడప నగర శివారులోని మద్రాస్ రోడ్డు, జేఎంజే కాలేజీ వద్ద ఉన్న పెంచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. గురువారం ఉదయం 8 గంటలకు లక్ష్మీ నారాయణ జపం, నర సింహస్వామి హోమం, సుదర్శన హోమం, లక్ష్మీ హోమం, పూర్ణాహుతి, కుష్మాండబలి, ఉత్సవ విగ్రహాలకు క్షీరాభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు లక్ష్మీ నరసింహ స్వామి సహస్త్ర నామావళి లక్ష్మీ సహస్త్ర నామా వళి దీక్ష హోమం తీర్థ ప్రసాదములు జరిగినవి. అనంతరం ఒంటిమిట్ట రాజశేఖర్ కోలాటం, చెక్కభజన బృందం వారిచే చెక్క భజన కార్యక్రమాలు జరిగాయి. పెంచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాలు ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వేద పండితులు నైషదం ప్రతాప శర్మ, నైషదంరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

# అడా ఛైర్మెన్‌కు ఘన సన్మానం



బద్వేలు అర్బన్, మే 04 ప్రభాతవార్త :

ఎమ్మెల్యే డా॥ సుధ, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ రమణారెడ్డి చేతుల మీదుగా మైదుకూరు రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వి.యంఎస్ ద డార్క్ ప్యారడైజ్ గ్రిల్‌లాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయికృష్ణ, మారె ్కట్ యార్డు వైస్ ఛైర్మెన్ సుబ్బారెడ్డితో పాటు పలువురు నాయకులను రెస్టారెంట్ నిర్వాహకులు మనోహర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు సాదరంగా ఆహ్వానించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. నగరాన్ని తలపించే విధంగా బద్వేలు పట్టణంలో రెస్టారెంట్‌లు ఉండడం కూడా ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రూపరాంపేట శివాలయం ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డి, 1వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, సింగసాని శివయ్య, కో ఆప ్షన్ మెంబర్ షరీఫ్, సాయిరాం దొడ్ల డైరీ పార్లర్ అంజి, షరీఫ్, నిషార్ అహమ్మద్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్‌కానిస్టేబుల్ రహీంబాబు గుండెపోటుతో మృతి

నందలూరు, మే 4 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రహీమ్‌బాబు గురువారం కడపలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించినట్లు సమాచారం రావడంతో ఆయనతో పాటు పనిచేస్తున్న సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు.

# అరుణాచలం, తిరుమన్నామలైకు ప్రత్యేక బస్సులు



మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :

పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కొరకు అరుణాచలం వెళ్ళడా నికి ఆర్టీసి ప్రత్యేకబస్సు సర్వీసులు కల్పించడం జరిగిందని వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకట రమణారెడ్డి తెలిపారు. తిరుమన్నామలైకు బస్సు సౌకర్యం కల్పించినట్లు రెండవ డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆర్టీసి డిపో ప్రాంగణంలో బస్సు సర్వీసులను ప్రారంభించారు. ప్రముఖ సైకాలజిస్టు, వైఎస్ ఆర్ గ్రాండు అధినేత ఏయిర్‌టెల్ సుధాకర్‌రెడ్డి, డిపో మేనేజర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లా డుతూ పుణ్యక్షేత్రాలకు వెళ్ళే ప్రయాణీకులకు ఆర్టీసి బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణీకులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



కేవి.పల్లె , మే 4 ప్రభాతవార్తః

రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. గురువారం మంలంలోని గర్నిమిట్ట లో గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆకుటుంబానికి ఏఏ పథకాలు అందుతున్నాయో వాటి గురించి వలంటీర్లు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరం సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకట రమణా రెడ్డి మండల జడ్పీటీసీ గజ్జలశ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ, సర్పంచి రమణమ్మ, వైకాపా మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వా నితులు వెంకటరమణ, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అమృతేశ్వరుని చూడతరమా

## -అష్టాదశ శక్తి పీఠాలతో శివ లింగాలు

ప్రొద్దుటూరు అర్బన్, మే4 ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణ పరిదిలోని పెన్నానది తీరానా అత్యంత విశాలమైన ఆల్లాదకరమైన వాతావరణంలో 120 అడుగుల ఎతైన అమృతేశ్వరస్వామి విగ్రహాన్ని పట్టణంలోని అన్ని మతాలకు సంబంధించిన వార సహకారంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. దేశంలో ఉన్న అష్టాదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలను ఒకేచోట భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఘనత ప్రొద్దుటూరు ప్రజలకే దక్కింది.

**దర్శించుకోవాలంటే:**

కడప జిల్లాలో మైదుకూరు నుంచి 20 కి.మి.ల దూరం, ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ వద్ద 7 కిలోమీటర్లు, వుంటుంది. ప్రొద్దుటూరులో ఉన్న ఆర్యవైశ్యులు భగవంతుని కృపకు పాత్రులయేందుకు వస్తుంటారు. వారి వ్యాపారాలు చేసుకుంటూ ఆర్యవైశ్యులు ఏదైనా సాధిస్తారన్న నమ్మకం ప్రజల్లో కలిగే విధంగా వారు నడుచుకుంటూ ఉంటారు. ఇందులో భాగంగా ప్రతి ఏడు అమృతేశ్వరస్వామి ఉత్సవాలు అధ్యక్షుని హోదాలో అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. స్వామి పక్కనే అయ్యప్ప దేవాలయం చూపరులను కట్టిపడేసే విధంగా, కేరళలో వెలసిన అయ్యప్ప దేవాలయం భక్తులకు దర్శనమిస్తుంది. ఆలయ నియమ నిబంధనలకు లోబడి ఇక్కడ భక్తులు ప్రవర్తించడం విశేషం. పేద ప్రజలు శక్తిపీఠాలను దర్శించుకోలేక, దర్శించుకోవాలనే కోరిక ఉన్న వారికి అమృతేశ్వర స్వామి వారి కోర్కెలు తీర్చడంలో ముందుంటారు. ఆయా ప్రదేశాలకు వెళ్ళి శక్తింపీఠాలను తీసుకొని వచ్చి వేదమంత్రోచ్చారణల మద్య ఒక్కో దేవతకు ఒక్కోరీతిలో ప్రాణ ప్రతిష్ట నింపారు. రాయలసీమ పరిధిలోనే ఇలాంటి దేవాలయం ఏర్పాటు చేయడం ఇదే ప్రప్రథమమని భక్తులు చెబుతున్నారు. శివరాత్రి రోజున భక్తజనంతో దేవాలయం కిక్కిరిసిపోతుంది. రెండు లక్షలమందికిపైగా స్వామిని దర్శించుకుంటారు. అదేరోజు అందరికీ ప్రసాదాలు ఏర్పాటు చేయడంతో కమిటీ ముందుంటుంది. ప్రతిరోజూ దూర ప్రాంతాల నుంచి అమృతేశ్వరస్వామిని దర్శించుకొనేందుకు భక్తులు తరిలి వస్తుంటారు.

**అవుట్ పాసుపోర్టు పోయినది**

గోపవరం మండలం దళితవాడకు చెందిన ఒబులం వెంకటయ్య s/o వెంకటసుబ్బయ్య, ఏప్రిల్ 31వ తేది మా గ్రామం నుండి ఆటోలో బద్వేల్‌కు వస్తుండగా అవుట్‌పాస్‌పోర్టు ఉన్న నా బ్యాగు పోయినది అవుట్‌పాస్‌పోర్టు నెంబరు B2580818 కలిగిన బ్యాగు పోయినది. ఎవరికైన దొరికినచో సెల్ : 9000689679 నెంబరుకు తెలుపగలరు.

## వైసిపి ప్రజాకంటక పాలనపై ఛార్జిషీట్ వేస్తాం

బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, జనసేన జిలానీబాష

ప్రొద్దుటూరు మే 4, ప్రభాతవార్త



రాష్ట్రంలో గత నాలు గేళ్లుగా వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన ప్రజా కంటక పాలనపై బిజెపి జనసేన ఉమ్మడి కార్యా చరణతో చార్జ్ షీట్ వేయనున్న ట్లు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు జనసేన జిల్లా ప్రోగ్రామింగ్ సభ్యులు జిలాని భాష లు సంయుక్తంగా తెలిపారు గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ నిలుపుమేరకు ప్రొద్దుటూరు నియోజక వర్గంలో 267 పోలింగ్ బూతులు ఉన్నాయని వాటికి బూతు కమిటీలు నిర్ణయించే ప్రక్రియ తుది దశకు చేరుకుం దన్నారు. ఐదు బూతు కమిటీలతో కలిపి ఒక శక్తి గ్రూపు కమిటీ ఏర్పాటు చేస్తున్నా మన్నారు ఇప్పటికే నియోజకవర్గంలో 200 ల బూతు కమిటీలు 53 శక్తి కమిటీలు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను తెలుసుకుని పార్టీకి నివేదించడమే ఈ కమిటీల ఉద్దేశం అన్నారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 6 నుండి బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజెపి జనసేన సంయుక్త కార్యాచరణకు వైసిపి ప్రభుత్వ అవినీతి, అక్ర మాలు, దౌర్జన్యాలు, అరాచకాలు, ప్రజాకంటక పాలన, పారిశ్రామిక తిరోగమనంపై చార్జిషీటు వేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలించిన టిడిపి వైసిపి ప్రాంతీయ పార్టీలతో సుమారు పది లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉందన్నారు. రాష్ట్రానికి అప్పు మోయలేని భారం పెంచిన ప్రాంతీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికలకు పోటీలో ఉన్నామని ప్రజలకు మేలు చేస్తామని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నాయని, ఈ రెండు ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు అప్పును పెంచే ప్రయత్నం చేశారు కానీ తగ్గించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. చేసిన అప్పులను ఎలా తీరుస్తారో స్పష్టం చేయాలన్నారు ప్రజా సంక్షేమ పథ కాలు నవరత్నాలు ఇలాంటివి పక్కన పెట్టి రాష్ట్ర ప్రజలకు అప్పు తీర్చే కార్యాచరణ ప్రకటించాలని బిజెపి సూటిగా ప్రశ్నిస్తోందన్నారు. బిజెపి ఖచ్చితమైన విధి విధానాలతో ప్రజల ముందుకు వస్తుందని అప్పులు తీర్చడానికి సమగ్ర ప్రణాళిక ప్రజల్లోకి తీసుకెళ్తుందని పారి శ్రామికీ కరణ గ్లోబలైజేషన్లో సామాన్యునికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుం దన్నారు వారిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకుంటూ ఒక సమగ్ర ప్రణాళికతో బిజెపి జనసేన ఉమ్మడి భాగస్వామ్యంలో ముందుకు వెళ్లడా నికి నిర్ణయించాలని పేర్కొన్నారు జనసేన నాయకులు జిల్లాని భాష మాట్లాడుతూ రాష్ట్రంలో అప్పు పుట్టనిదే ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణాలు ఏ మేరకు జరుగుతున్నాయో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ చేతకాలి వైసిపి ప్రభుత్వ బిజెపి జనసేన ఉమ్మడి కార్యా చరణతో పోరాటం చేయడానికి సంతోషంగా ఉందన్నారు. సమా వేశం లో బిజెపి పట్టణ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం రాజుపాలెం నాయ కులు రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి భూమిని కాపాడండి..

కడప కార్పొరేషన్, మే 4, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఉక్కాయపల్లె గ్రామ పొలానికి సంబంధించిన ఖాతా నెంబర్ 679, సర్వే నెంబర్లోని 623, 648/2, 648/ఎ2లకు సంబంధించిన 0.67 సెంట్లు విస్తీర్ణం గల భూమిని కొంత మంది ఆన్లైన్లో నమోదు చేసుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని చీర్ల సుదర్శన్ ఆరోపించారు. మా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సంబం ధిత అధికారులకు వినతిపత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీ నాలీ చేసుకుంటూ ఉన్న భూమి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నా మన్నారు. మా భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారి నుంచి కాపాడి, న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు.

## లక్ష్య సాధన సిద్ధి కోసం కృషి చేయండి..

కడప కార్పొరేషన్, మే 4, ప్రభాతవార్త:



చదువులో ఒక లక్ష్యం ఉండాలి. లక్ష్యం సాధించడానికి కృషి చేయాలి. పరిశీలనాత్మక దృక్పథం వలన విష య విజ్ఞానం వృద్ధి చెందుతుందని డీఈవో వై.రాఘవరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం కడప శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (స్విస్ట్ ఇంజినీరింగ్ కాలేజీ)లో వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకు లను అలరించాయి. ముఖ్య అతిథిగా డ్యాన్స్ మాస్టర్ అనిల్ హాజరయ్యారు. ఇంజినీరింగ్ కాలేజీ వ్యవస్థాపకులు, ఛైర్మన్ రాజోలి వీరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలుగా ఉన్నప్పుడే సమయాన్ని సరిగా వినియోగించు కోవడం అలవరుచు కోవాలన్నారు. చదువులో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. కళాశాల ఛైర్మన్ రాజోలి సాయి చరణ్రెడ్డి మాట్లాడుతూ విషయా విష్కరణకు పరిశీలనాత్మక దృష్టి నాంది పలుకుతుందని విద్యార్థులకు సూచించారు. నేర్చుకునే అంశాల పట్ల శ్రద్ధతో వ్యవహరించాలన్నారు. పరిశీలనాత్మక దృక్పథం ఉండి పరిశీలన చేయడం వలన విషయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఇన్ఛార్జి ప్రిన్సిపల్ చంద్ర ఓబుల్రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.డి.వి.సురేష్బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవరం డైరెక్టర్గా కెపి.రవీంద్ర

### పోలీస్బందోబస్తు మధ్య బాధ్యతలు స్వీకరణ

మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :



ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ నూతన డైరెక్టర్గా డాక్టర్ కెపి.రవీంద్ర గురు వారం బాధ్యతలు చేపట్టా రు. ఆయనతో పాటు కేఆర్. జోయల్ స్వరూప్ కుమార్, నర్సింగ్కాలేజ్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. గట్టి పోలీస్ బందోబస్తు మధ్య వీరి బాధ్యతల స్వీకరణ జరిగింది. రాయలసీమ డయాసిస్ బిషప్ వరప్రసాద్ సమక్షంలో వీరు బాధ్యతలు స్వీకరిం చారు. మదనపల్లె నుంచి ఆరోగ్యవరంకు పెద్దఎత్తున వాహనా ల్లో వీరు ర్యాలీగా వచ్చి ఆరోగ్యవరంలో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. గతంలో డైరెక్టర్గా ఉన్న వెస్లి పదవీవిరమణ చెందారన్న నెపంతో కోర్టు ఆదేశాలు, న్యాయపరంగా వీరు నూతన డైరెక్టర్లుగా నియామకం అయ్యా రని బిసెప్ వెల్లడించారు. వీరితో పాటు డాక్టర్ బి.సునీల్ వరకుమార్ ఏఎంసి లైజన్ ఆఫీసర్ గానూ, భక్తవత్సలం పిఆర్ఓగానూ, మడిన్కుమార్ ఫైనాన్సి షియల్ ఏడి గానూ, డిప్యూటి డైరెక్టర్గా డాక్టర్ శీరీన్ లారెన్స్ నియా మకం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు ప్రార్థనలతో వీరు బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఆరోగ్య వరంలో ఎలాంటి ఘటనలు జరగకుండా డిఎస్పి కేశప్ప ఆధ్వ ర్యంలో గట్టి పోలీస్బందోబస్తనిర్వహించారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవరంకు పూర్వవైభవం వచ్చేలా నిశ్వార్థంగా అభివృద్దికి కృషి చేస్తానన్నారు.

## వేగ లిఫ్ట్ ఎస్కలేటర్స్ షోరూం ప్రారంభం..

కడప వైద్యవిభాగం, మే 4, ప్రభాతవార్త:



కడప నగరం పాత బైపాస్ భాగ్యనగర్ కాలనీలో వేగ లిఫ్ట్ ఎస్కలేటర్స్ షోరూంను గురువారం ప్రారంభించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులుగా తెదేపా నాయ కులు, ఖాజీపేట తెదేపా మండల యువ నాయకులు తుట్టి రాము యాదవ్, సిద్దిక్ పాల్గొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ ఉమేష్ మాట్లా డుతూ రాయలసీమలోనే మొట్ట మొదటి బ్రాంచ్ అని అన్ని రకాల లిఫ్ట్ ఎస్క లేటర్స్ ఏర్పాటు చేశామని స్టార్టింగ్ రూ.3.99 లక్షల నుంచి లిఫ్ట్ ఉన్నాయని తెలిపారు. గుంత లేకపోయినా మిషన్ రూం లేకపోయినా గిఫ్ట్ ప్రొవైడ్ చేస్తామని తెలిపారు. నాలుగుకు నాలుగు అడుగులు స్థలం ఉన్నట్లయితే లిఫ్ట్ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. మా వద్ద ప్యాసింజర్స్ ఎలివేటర్స్, హాస్పిటల్ ఎలివేటర్స్, గూడ్స్ ఎలివేటర్స్, మిషన్ ఎలివేటర్స్, క్యాస్సిల్ ఎలివేటర్స్, కార్ ఎలివేటర్స్, స్ట్రక్చర్ ఎలివేటర్స్ ఉన్నాయని మన కడప ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఎస్ఓ సర్టిఫైడ్ కంపెనీ అని రెండు సంవత్సరాలు ఫ్రీ మెయింటెనెన్స్ సౌకర్యం ఉందని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ మహేష్ పవన్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడాలంటే చంద్రబాబు తిరిగి సీఎం కావాలి

### – ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి

సిద్దవటం, మే 4, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడాలంటే వైసీపీ పాలన పోయి తెదేపా రావాలని వచ్చే 2024 ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుం దని తిరిగి రామరాజ్యం వస్తుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వంతాటిపల్లె గ్రామంలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజలందరూ తెదేపా రావాలని సీఎంగా చంద్రబాబు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ రాంగోపాల్రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసు నాలుగు సంవత్సరాలుగా సీబీఐ విచా రిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని కోర్టులో కూడా సీబీఐ ఛార్జిషీట్ కోర్టు కు సమర్పించిందని అవినాష్రెడ్డిని అరెస్టు చేయడంలో సీబీఐ ఎందుకు ఆలోచి స్తుందో అర్థం కావడం లేదన్నారు. రాజంపేట నియోజకవర్గంలో వర్షాలు పడి పంట పొలాలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదని వారు ప్రశ్నించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చూసి వైసీపీ ప్రభుత్వానికి భయం పట్టుకుందని పాదయాత్ర భగ్నం చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం టీడీపీ నాయకుడు జంగిట రాజేంద్రప్రసాద్ కుమారుడు పవన్కుమార్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సిద్దవటం మాజీ జడ్పీటీసీ సభ్యుడు చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ మండలాధ్యక్షులు లక్ష్మీనారాయణ, గాలి సుబ్బయ్య, అసెంబ్లీ అధికార బీసీ నాయకులు రాజశేఖర్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా తీర్థం పుచ్చుకున్న 50 కుటుంబాలు

జమ్మలమడుగు, మే 4, ప్రభాతవార్త:



పెద్దముడియం మండలంలోని చిన్నముడియం, గర్లలూరు గ్రామా ల్లో గురువారం తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బ రామిరెడ్డి పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయన సమక్షంలో గర్ల లూరు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో లక్కిరెడ్డి పురుషోత్తం రెడ్డి (వైస్ప్రెసిడెంట్), లక్కిరెడ్డి రామసుబ్బమ్మ (వార్డు మెంబర్), గూడ రామలింగారెడ్డి (వార్డు మెంటర్), లక్కిరెడ్డి భాస్కర్రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పరమే శ్వర్రెడ్డి, కొండారెడ్డి, పెద్ద కొండారెడ్డి, మహేశ్వర్రెడ్డి, జగదీష్రెడ్డి, హనుమంత్ రెడ్డి, ముక్కామల శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, శేఖర్రెడ్డి, దస్తగిరిరెడ్డి, దండు నాగయ్య, దండు బాలచెంచు, ఓబులేసు, బాబయ్య, చెంచు ఓబన్న, పెద్ద ఓబులేసు, రవి, లక్ష్మి ఓబులేసు, సుబ్రమణ్యం, ఓబులేసు, గరిసెలూరు గ్రామం లోని ఈదుల హుసేన్రెడ్డి, గుండాల సుధాకర్, చంటి, సాల్మన్, ఏసురత్నం, పత్తూరి ఓబులేస్, సాదు ఆనందరావు, మార్క్, ఏసన్న, రత్నం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూపేష్రెడ్డి మాట్లాడుతూ నాపై పార్టీ అధినాయకత్వంపై నమ్మకంతో పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి దన్య వాదాలు తెలిపారు. నమ్మి వచ్చిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దె దించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు తెదేపా మండల అధ్య క్షుడు నాగేశ్వర్రెడ్డి, జమ్మలమడుగు నియో జకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నవనీశ్వర్రెడ్డి, రాయల్ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తులసి రెడ్డి, నరసింహారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో నేడు మున్సిపల్ శాఖ మంత్రి పర్యటన

ప్రొద్దుటూరు మే 4, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం లో జరుగుతున్న అభివృద్ధి పనుల సందర్శన, ప్రారంభ కార్యక్రమాలలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శుక్రవారం పర్యటించనున్నారు. ఆయనతో పాటు కడప ఎంపీ అవినాష్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాజమౌళి శివప్రసాద్ రెడ్డి లు పాల్గొంటారు. మొదటగా ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహానికి మంత్రి చేరుకుంటారు అనంతరం 10.15 గంటలకు థర్డు కాలనీలో 76 లక్షలతో ఏర్పాటుచేసిన పార్కును ప్రారంభిస్తారు. 10.35 గంటలకు స్థానిక శివాలయం సెంటర్ నందు 50 కోట్లతో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలిస్తారు. 10.50 గంటలకు శ్రీరాముల పేటలో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తారు. 11 15 గంటలకు ప్రొద్దుటూరు పట్టణ ప్రజల త్రాగునీటి సమస్య ను తీర్చేందుకు రామేశ్వరంలో 120 కోట్లతో అమృత పథకం ద్వారా నిర్మిస్తున్న పనులను పరిశీలిస్తారు. 11.35 గంటలకు పట్టణంలో మూడు 3.50 కోట్లతో గాంధీ పార్క్ నిర్మాణం పనులను సందర్శిస్తారు. అనంతరం జరిగే ప్రెస్ కాన్ఫరెన్సో పాల్గొం టారు. 12.30 గంటలకు 3.25 కోట్లతో స్థానిక గౌని సర్కిల్ నుండి వాసవి సర్కిల్ వరకు జరిగిన రోడ్డు విస్తరణ పనులు ఫోల్ లైటింగ్ ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం వైసిపి నాయకులు లక్కిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి నివాసానికి చేరుకుంటారు.

## వైభవంగా నరసింహాస్వామి జయంతి వేడుకలు

మదనపల్లె, మే 4 ప్రభాతవార్త:



పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద శ్రీవారినగర్లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో రెండురోజులు పాటు శ్రీ నరసింహా స్వామి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు, అర్చకులు రమేష్ ఆధ్వర్యంలో ఉత్సవాలు రెండు రోజులు పాటు వైభ వంగా జరిగాయి. 3న బుధవారం సుదర్శన నరసింహాహోమం ఘనంగా జరిగిం ది. గురువారం స్వామివారికి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు ఆలయం చుట్టూ, శ్రీవారినగర్లో స్వామివారిని పల్లకిలో ఊరేగింపు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సేవా దృక్పథంతోనే ఉచిత కత్నా కార్యక్రమాలు

### – మహబూబ్ స్టోన్ క్రషర్స్ ప్రొప్రైటర్ షఫీవుల్లా

కలికిరి, మే 4, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్తోమత లేని ముస్లిం మైనార్టీ సోదర కుటుం బాలను తమ వంతు ఆదుకునేందుకు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత కత్నా కార్యక్రమాలు, ఉచిత దంత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ స్టోన్ క్రషర్స్ ప్రొప్రైటర్ షఫీవుల్లా పేర్కొన్నారు. మండలంలోని గడిలోని ఉర్దూ పాఠ శాలలో ఉచిత కత్నా కార్య క్రమం జరిగింది. కార్యక్రమానికి చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై సుమారు వంద మంది చిన్నారులకు ఉచిత కత్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షఫీవుల్లా మాట్లా డుతూ గత 2006 నుంచి తమ కుటుంబం పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతూ వస్తోందన్నారు. సమాజంలో తమ వంతు సేవలందించాలని తమ కుటుంబ ఆశయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఎస్.మస్తాన్, ఎస్.యసాన్, ఎస్.రహం తుల్లా, మహ్మద్రఫీ, ఎస్.హైదర్ అలీ, యూత్ సభ్యులు షేక్ జయేబ్, మహ్మద్ సుహేబ్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో రోజువారి గేటు రుసుము రద్దు చేయాలి : ఏఐటియుసి

మైదుకూరు మే 4, ప్రభాతవార్త



మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలోని ప్యాసింజర్ ఆటోలకు, వీధి విక్రయదారు లకు సంబంధించిన తోపుడు బండ్లకు, రైతులకు సం బం ధించిన కూరగాయ గంపలకు మునిసిపాలిటీ వేలమునందు రోజు వారి రుసుము రద్దుచేసి వేలం నిర్వహించుకోవాలని గురువారం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు ఏఐటి యుసి నాయకులు. స్థానిక మున్సి పాలిటీ కార్యాలయంలోని శ్రీ శక్తి భవనంలో జరిగిన సర్వసభ్య సమా వేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు ఈ పత్రం అందిం చారు. దీనిపై ఎమ్మెల్యే, కమిషనర్కు వేలం నందుపై వాటికి వెసులు బాటు కల్పించాలని అలా కుదరని పక్షంలో నేనే స్వయం గా డబ్బులు చెల్లిస్తానని తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ రాష్ట్రం లో ఏ మున్సిపాలిటీ నందు పై వాటికి రోజువారి గేటు లేదని మైదు కూరులో కూడా గేటు తీసుకోకూడదని వెంటనే వేలం టెండర్ నోటిఫి కేషన్ నందు పై వాటిని తొలగించి టెండర్ కి పిలవాలని లేని పక్షంలో పోరాటం చేయక తప్పదని తెలిపారు. మునిసిపాలిటీ అభివృద్ధికి బాలికల పాఠశాల భవనాలు, పాలిటెక్నిక్ కళాశాల, మున్సిపల్ స్టేడియం, పార్కు, గవర్నమెంట్ ఐటిఐ గవర్న మెంట్ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పి.పవన్ కుమార్ వినతి పత్రం సమ ర్పించారు. కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, నియోజక వర్గ అధ్యక్షులు పి. భాస్కర్, నియోజకవర్గ కార్య దర్శి ఏ.వి. శివరామ్ ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.షా వలి, షాబుద్దీన్, ఖాదర్ బాషా, చిన్నా, రాజు, ఖాసిం పీరా ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి, ప్రణవ్ పాల్గొన్నారు.

## మైదుకూరులో డ్రైయినేజీ పనులకు భూమిపూజ

మైదుకూరు మే 4, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో డ్రైనేజీ పనుల నిర్మా ణం కొరకు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మునిసిపల్ ఎన్ని కల్లో మునిసిపాలిటీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గురువారం 12 వార్డు లో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో టైలర్ భాషా పీర్ ఇంటి వద్ద నుండి డ్రైనేజీ మెయిన్ కాలువలో కలుపుతూ 360మీటర్లు పొడ వునా డ్రైనేజీ నిర్మా ణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైస్ చైర్మన్ చాపల షరీఫ్, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారా యణ రెడ్డి, మైదుకూరు వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, వైసిపి పార్టీ మైదుకూరు పట్టణ అధ్యక్షులు లింగన్న, వైసిపి నాయకులు భరత్ కుమార్ రెడ్డి, వైసిపి పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి, మునిసిపల్ కమిషనర్ వై.రంగ స్వామి, ఏ.ఈ , మునిసిపల్ కౌన్సిలర్లు, కో- ఆప్షన్ మెంబెర్స్ వార్డ్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా ముగిసిన కెజి సెట్ 2కె 23

కడప మే 4, ప్రభాతవార్త



కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళా శాల కేఎల్ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల వారి సంయుక్త ఆధ్వ ర్యంలో మే 1వ తేది నుండి 4 వ తేదీ వరకూ ప్రతిష్ఠాత్మకంగా నిర్వ హించిన ఈ కే జీ సెట్ - 2కె23 విజయవంతంగా ముగిసినదని కళా శాల ప్రధానాచర్యులు డాక్టర్ వీ ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సంద ర్భం గా వారు మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రాయల సీమలోని వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఈ పరీక్షా ఫలితాలను మే 30 వ తేదీన విడుదల చేస్తామని తెలుపుతూ ఈ కేజీ సెట్ 2 కే 23 ఏపీ ఎంసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించామని, తద్వారా ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థిని, విద్యార్థులకు రాబోయే ఎంసెట్ పరీక్ష పట్ల అవగాహనతో పాటు, అనుభవ సామర్థ్యాలు మెరుగుపడతాయని కేజీ సెట్ నిర్వాహకులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం కళా శాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి నాని గారు విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ అని తెలియజేశారు. ఈ సంద ర్భం గా తల్లిదండ్రులు కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధికై కేంద్ర మూలాలు, అధ్యాపక సిబ్బంది, వనరుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, సెక్రటరీ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కే ఎల్ ఎం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్ , వివిధ విభాగాధిపతులు, కేజీ సెట్-2కే23 కన్వీనర్టి కిషోర్ కుమార్ గారు, అడ్మిషన్ కమిటీ డీన్ కె. రామ్మోహన్ రెడ్డి, సెట్ కార్య నిర్వాహక సిబ్బం ది, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయ వంతం చేసారు.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు క్రైం, మే 4, ప్రభాతవార్త:



శ్రీ నృసింహ జయంతి పర్వదినాన్ని పురస్క రించుకొని ప్రొద్దుటూరు ఆశ్రమంలో గురువారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక అభిషేక, పూజాది కార్యక్రమాలు, మహానివేదన, మహ మంగళహారతి నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం



కడప వైద్యవిభాగం, మే 4, ప్రభాతవార్త:

కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని యువజన కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూత్ జోడో బూత్ జోడో రాష్ట్ర కోఆర్డినేటర్ నందిమం డలం విజయ్ సుశీల్కుమార్ అన్నారు. బెంగళూరు అర్బన్ గాంధీనగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం జరుగుతుందని పూర్తి విశ్వాసం మాకుందని కాంగ్రెస్ భవిష్యత్తు విజయాలకు ఒక మైలురాయిగా మారుతుంద న్నారు. ఈ విజయం జాతీయ స్థాయిలోనూ పార్టీ పుంజుకోవడానికి దోహదం చేస్తుందన్నారు. బీజేపీని సాగనంపడానికి ఆతురతతో ఎదురుచూస్తున్నా రని 2024 సంవత్సరంలో మా నాయకుడు రాహుల్గాంధీ ప్రధాన మంత్రిని చేసు కోవడమే మా ఏకైక లక్ష్యమన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విన్సిజాన్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్ల పవన్కుమార్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీదేవర రాయి నల్లగంగమ్మ ఆలయం

సంబేపల్లె, మే 4, ప్రభాతవార్త:



భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్ల గంగ మ్మ తల్లి ఆలయం ఈ నల్ల గంగమ్మ తల్లి ఆలయానికి పొరుగు జిల్లాలైన కడప, చిత్తూరు జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారి కృపకు పాత్రులై కోర్కెలు తీర్చుకుంటున్నారు.

**ఆలయ చరిత్ర..** నేత్ర యుగంలో ఈ ప్రాంతం దట్టమైన అడవిగా ఉండేది. పశువుల కాపరులు అడవిలో మేకలు మేపుకుంటూ ఉండే వారు. ఒక మేకల కాపరి మందలో ఎంతో కాలంగా ఒక కుంటి మేక కుంటు కుంటూ ఉండేది. ఒక రోజు ఆ మేకల మంద ఆ ప్రాంతంలో ముళ్లపొదలో నుంచి దాటుకొని రాగా మామూలు మేకగా నడుచుకుంటూ రావడం గమనించిన మేకల కాపరి ఆశ్చర్యానికి గురయ్యాడు. ముళ్ల పొదల్లో వెతకగా ఓ బండరాయి కనిపిం చింది. ఆ రాయిపై తెలియని భాష లో అక్షరాలు ముగ్గులు ఉన్నట్లు గుర్తించారు. దీనిని శక్తివంతమైన రాయిగా గ్రహించిన కాపరులు పూజలు చేయడం ప్రారం భించారు. అదే సమయంలో ఆ దారిని వెళ్తున్న మహా ముని పూజలు అందు కుంటున్న బీజాక్షరాలతో వెలసిన ఈ రాయిని శక్తి రాయిగా గుర్తించి ఎదురుగా నల్ల గంగమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిం చడం జరిగింది. తూర్పున కదిరి దేవుని కొండ, పడమర దుర్గం, ఉత్త రాన వెదుర్గ కాండ, దక్షిణాన ముగదాల కొండల మధ్యన వెలసిన నల్ల గంగమ్మ తల్లికి ఓ చిన్న ఆలయం నిర్మితమైంది. ఈ గుడిలోనే పూజలందుకుంటూ వచ్చిన నల్ల గంగమ్మ తల్లి దేవరాయ నల్ల గంగమ్మ తల్లిగా ప్రసిద్ధి చెందింది. ఒక రోజు నల్ల గంగమ్మ తల్లి రాయచోటికి చెందిన ఓ వ్యాపారి మురళి స్వామికిస్వప్నంలో కనిపించే తనకు ఆలయాన్ని కట్టి గుడి నిర్మిస్తే భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తానని ఆజ్ఞాపించింది. ఆ అమ్మవారి ఆజ్ఞ ప్రకారం మునగ మురళి స్వామి తన శక్తి మేర కు గుడి కట్టి ఆలయాన్ని అభివృద్ధి పరిచి నిత్యం పూజలు జరిగేలా విశేష కృషి చేస్తున్నారు. ఎన్నో మహిమల్ని కనపరుస్తూ భక్తుల పాలిట వరప్రదాయనిగా వెలసిన శ్రీనల్లగంగమ్మ ను పొరుగు జిల్లాల నుంచి కూడా వచ్చి నిత్యం అమ్మవారిని దర్శించుకుం టున్నారు.

**చురుగ్గా తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తి :** జరగనున్న దేవరాయ నల్ల గంగమ్మ తిరునాళ్ల ఉత్సవ ఏర్పాట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మురళీ స్వామి ఆలయ ఈవో కొండారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని రకా ల ఏర్పాట్లను ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు హో మాలు ఉంటాయని తెలిపారు. రాత్రివేళ జాగారణ కోసం చెక్కభజన జబర్దస్త్, ఢీజోడి డ్యాన్స్ సాంస్కృతిక కార్యక్రమాల్లో పెద్దఎత్తున దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. చాందిని బండ్ల మెరవని అద్భుతంగా ఉంటుందని తెలి పారు. మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కడప, చిత్తూరు, నెల్లూరు, కర్నూలు ఉమ్మడి జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలి రానున్నారని తెలిపారు.

## నడింపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, మే 4, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంట పంచాయతీ నడింపల్లె గ్రామంలో స్థానిక సర్పం చ్ ఎ.రెడ్డిరాం, కార్యదర్శి తిమ్మారెడ్డిల చొరవతో మంచినీటి సమస్య పరిష్కార మైంది. గ్రామంలో ట్రాన్స్ఫార్మర్, మంచి నీటి మోటారు మరమ్మతులకు గురైంది సమస్యను సర్పంచ్, కార్యదర్శి దృష్టిలకు ప్రజలు తీసుకెళ్లడంతో తక్షణం స్పందించిన వారు ట్రాన్స్ఫార్మర్, మోటారును ట్రాన్స్కో ఏఈ ముజీబ్ రెహమాన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఏఈ ట్రాన్స్ ఫార్మర్ ఇప్పించడం జరిగింది. రక్షిత మంచినీటి మోటారు మరమ్మతులు చేయిం చడంతో మంచినీటి సమస్య పరిష్కారమైంది. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక సచివాలయ లైన్మెన్ నరసింహులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరుకున్న ధర్నా



లక్కిరెడ్డిపల్లె, మే 4, ప్రభాతవార్త:

అనంతపురం గంగమ్మ తల్లి ఆలయ భూమి అక్రమాలపై మూడో రోజు గురు వారం నిరాహారదీక్ష చేపట్టారు. విశ్వహిం దూ పరిషత్ ఆలయ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఆనందం గజపతి రాజు, విశ్వహిందూ పరిషత్ ప్రకండ ప్రముఖులు ఎన్ఆర్ ఆంజనేయరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ఆలయ భూములు పరిరక్షణ సమితి అధ్యక్షులు కొండూరు వెంకట రామరాజు, కోకన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం ఆలయ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నిం చారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ధర్నాలు కొనసాగిస్తా మన్నారు. కార్యక్రమానికి మద్దతుగా బీజేపీ మేధావుల సంఘం సభ్యుడు డా.శ్రీని వాస రాజు, జిల్లా కార్యదర్శి చీర్ల శ్రీనివాస యాదవ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ, బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణ, విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ ప్రముఖులు ఉపా ధ్యక్షులు భాస్కర్రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామచంద్రారెడ్డి, తిరుపతి శ్రీని వాసులు పీవీ రమణ, నార్పరెడ్డి, ఈశ్వరయ్య, గంగాధర్ తెలిపారు.వారు మాట్లాడుతూ హిందూ ఆలయాల భూములు మాత్రం పప్పులు బెల్లాలుగా పంచినట్లు ఈ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఇలా ఇష్టానుసారం దేవాలయాలు భూములు స్థలాలు ఆక్రమించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

# సంక్షేమ సృష్టి, పేద ప్రజల కోసం పుట్టిన పార్టీ వైఎస్ఆర్‌సిపి

### - ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, మే 4 ప్రభాతవార్త

ప్రజలకు ఏమి కావాలో సుదీర్ఘ పాదయాత్రలో కనుగొని మేనిఫెస్టో తయారీ చేసి అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 90 శాతం మేనిఫెస్టోని హామీలు అమలు చేసిన పార్టీ వైఎస్ఆర్సిపి అని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం వైసిపి పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి మెగా పీపుల్ సర్వే దాదాపు కోటి ఇండ్లకు చేరింది. మేము ప్రజలకు ఏమి చెప్పాము, ఏమి చేశామో మేనిఫెస్టోతో సెల్ఫీ దిగుతామన్నారు. 2014 మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన టిడిపి ఏమి చేశారో చెప్పగలరా? మేనిఫెస్టో తో సెల్ఫీ కి సిద్ధమేనా? అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుకోటములు సహజం, మేము 151 సీట్లతో గెలిచామన్న గర్వం మాకు లేదు. టిడిపి ఓడిపోయిందని కూడా వారి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను గౌరవిస్తాం. సాధారణంగా గెలిచిన పార్టీ నాయకులు ర్యాలీలు, సంబరాలు చేస్తారు. కానీ వైఎస్సార్సీపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి విచారించడం, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడగడం దేశ చరిత్రలో బహుశా ఎక్కడ జరగలేదు. గ్రామీణ ప్రాంతంలో ప్రాంతాల్లో 90 శాతం పట్టణ ప్రాంతాల్లో 80% ప్రజలకు లబ్ది చేకూరింది అన్నారు. కరోనా సమయంలో ఆర్థిక ఇబ్బందులతో చితికిపోతున్న సమయంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి వలసలను నివారించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. నేడు చంద్రబాబు యాత్రలు చేస్తున్నారు, ఈ వయసులో ఆయన పోరాటపటిమ మంచిదే. కానీ క్రెడిబుల్టి నిరూపించుకోవాలన్నారు. చంద్రబాబు కొత్తగా ఎన్నికలకు వెళ్లడం లేదు. ప్రజలు ఆయనకు అవకాశం ఇచ్చారు. 14 ఏళ్ళు సీఎంగా ఉన్నారు. ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో ఈ మూడు సంవత్సరాల్లో విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందేది.చిన్న ఆఫీసు కూడా



వెళ్లకూడదని అనునిత్యం కోర్టులో స్టే తేస్తూ అడ్డుకుంటూ వస్తున్న వ్యక్తి చంద్రబాబు అమరావతిని అవినీతిమయం చేశాడన్నారు. రాజధాని నిర్మాణం సామాన్య విషయం కాదు, సౌదీ అరేబియా,ఇండోనేషియాలో రాజధాని నిర్మాణంలో ఫెయిల్యూర్ ఎదుర్కొంటున్నాయన్నారు. మనకున్న ఆర్థిక వనరులతో రాజధాని నిర్మాణం అత్యంత కష్టంతో కూడుకున్నది. విశాఖపట్నం అభివృద్ధి చెందిన నగరం. వైఎస్ఆర్సిపి ఏదైనా మంచి చేస్తుందంటే ప్రతిదానికి అడ్డుకుంటున్న వ్యక్తి చంద్రబాబు. ప్రచారం కోసం హెలికాప్టర్లో తాపీ మేస్త్రీ ని తీసుకెళ్లి తీసుకెళ్లే నైజం చంద్రబాబుది. భోగాపురం ఎయిర్పోర్ట్ విషయంలో బండ వేశాడే తప్ప వాటికి ఎలాంటి అనుమతులు లేవు. వైఎస్ఆర్సిపి ప్రజలకు అండగా ఉంటుంది, ప్రజలకు అనుగుణంగా పనిచేస్తుంది. అమరావతి అన్న, అమరావతి రైతుల అన్న మాకు ద్వేషం లేదు. హైదరాబాదులో నిజాం పాలన నాటి నుంచి మహారాష్ట్రలోని నాగపూర్, సోలాపూర్ కర్ణాటకలో గుల్బర్గాల ప్రాంతలా అన్ని వర్గాల సాంస్కృతిక సాంప్రదాయాల కలిగిన వారు ఐక్యమత్యంగా ఉండడంతో త్వరగా అభివృద్ధి చెందింది. వైజాగ్ లో అలాంటి కల్చర్, అభివృద్ధి చెందిన నగరం. న్యాయ వ్యవస్థ నుంచి అన్ని అధిగమించి కేంద్రం నుంచి అనుమతులు రాగానే కర్నూల్ లో కూడా మరో రాజధాని అన్నారు.

## వైభవంగా సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

### మూడు రోజులుగా ప్రత్యేక పూజలు : అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



బద్వేలు, మే 04 ప్రభాతవార్త :

పట్టణంలోని కుమ్మరికొట్టాలు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ నెల 2వ తేది నుండి నేటి వరకూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. శ్రీ మహా గణపతి మేధా దక్షిణ మూర్తి శ్రీ సీతా లక్ష్మణ హనుమత్స మేత పట్టాభిరామ చంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం కుంబాభిషేకంతో ప్రారంభించారు. 2వ తేది మంగళవారం గణపతి పూజతో ప్రారంభమైన మహోత్సవ కార్యక్రమాలలో భాగం అదే రోజు యాగశాల ప్రవేశం, కలశ స్థాపన, నవగ్రహ వాస్తు పారాయణం, అభిషేకం, అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 3వ తేది బుధవారం చండీ హోమం, సుదర్శనం యాగం నిర్వహించి గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా పుర వీధులలో నిర్వహించారు. నేడు గురువారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంతో పాటు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. పూర్ణాహుతి, కుంబాభిషేకం, సర్వ దర్శనం, ఆశీర్వాదం కార్యక్రమాలు చేపట్టారు. బ్రహ్మశ్రీ డా॥ అయలావఝుల రామకృష్ణ శాస్త్రి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజూ గ్రామోత్సవంతో పాటు కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 4వ తేది గురువారం సీతారాముల కల్యాణం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఉపాధి సామాజిక తనిఖీ

దువ్వూరు, మే 4, ప్రభాతవార్త:

దువ్వూరు మండలంలోని ఉపాధి హామీ పథకం సంబంధించి 2022-23 పనుల సామాజిక తనిఖీ మొదలైనట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏపీవో రామ చంద్రారెడ్డిలు తెలిపారు. సామాజిక తనిఖీ బృందం షెడ్యూల్ ప్రకారం వివిధ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనులు పరిశీలిస్తారని అక్కడ లోటుపాట్లు ఉంటే వాటిని నమోదు చేస్తారన్నారు. పనులు తనిఖీ అయిన అనంతరం ఈనెల 7వ తేదీ నుంచి 15 వరకు 23 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తారన్నారు. అనంతరం మండల స్థాయిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద 17న ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ బృందం సమావేశం ఏర్పాటు చేస్తుందని అందులో గత ఏడాది జరిగిన ఉపాధి హామీ పనుల నివేదికలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీరాజ్ ఏఈలు సహకరించి సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలన్నారు.

## మోదీ పాలనలో మీడియాకు స్వేచ్ఛ లేదు



వేంపల్లె, మే 4, ప్రభాతవార్త :

మోదీ పాలనలో మీడియాకు స్వేచ్ఛ లేదని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫ్రాన్స్‌కు చెందిన ఆర్ఎస్ఎఫ్ అనే అంతర్జాతీయ మీడియా పర్యవేక్షక సంస్థ మీడియా స్వేచ్ఛపై 180 దేశాలలో సర్వే నిర్వహించగా భారత్‌కు 161వ స్థానం వచ్చిందన్నారు. నార్వే, ఐర్లాండ్, డెన్మార్క్ దేశాలకు వరుసగా 1, 2, 3స్థానాలు, పాకిస్తాన్‌కు 150, శ్రీలంకకు 135వ స్థానాలు వచ్చాయన్నారు. చివరకు ఆఫ్ఘనిస్తాన్‌కు కూడా 152వ స్థానం వచ్చిందన్నారు. మీడియా రంగానికి ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర దేశంగా ఆ నివేదిక పేర్కొందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యవాదులు మేల్కొనాలని తులసిరెడ్డి సూచించారు.

**- అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు పూర్తి కాకపోవడం దురదృష్టకరం :**

పులివెందుల పట్టణంలో ముఖ్యమంత్రి జగన్ నివాసం ఉండే బాకరాపురం, చుట్టుపక్కల ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్నా పూర్తి కాకపోవడం దురదృష్టకరం అని తులసిరెడ్డి అన్నారు. సొంతూరులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజిని పూర్తి చేయలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు నిర్మిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని తులసిరెడ్డి అన్నారు.

## బీటెక్ రవిని వెంటనే జిల్లా బహిష్కరణ చేయాలి



పులివెందుల, మే 4, ప్రభాతవార్త :

ప్రశాంత వాతావరణంలో ఉన్న చక్రాయపేట పల్లెల్లో గొడవలు రేపిన బీటెక్ రవిని వెంటనే జిల్లా బహిష్కరణ చేయాలని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. గురువారం పులివెందులలో వైకాపా నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీటెక్ రవి నీ గుండాగిరి, రౌడీయిజం చంద్రబాబు దగ్గర చూపించు అంతేకానీ ప్రశాంతంగా ఉండే పులివెందులలో అరాచకాలు, అలజడులు సృష్టిస్తే ప్రజలే తరిమికొడతారన్నారు. ఏమిచెప్పినా, ఏమి మట్లాడినా రాసే పత్రికలు వాటిని ప్రసారం చేసే ఛానళ్లు ఉన్నాయని డిబేట్‌లు, ఓపెన్‌హార్ట్ అంటూ నోటికి ఎన్నివస్తే అన్ని అవాస్తవాలు, కట్టుకథలు మాట్లాడితే భవిష్యత్తులో ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. పులివెందులలో ఏ సమస్యలో ఇతను ప్రజల పక్షాన ఉన్నాడు, కరోనా కష్టకాలంలో అసలు పులివెందులలో అడుగైనా పెట్టాడా, ఇతను పోటీ చేస్తే డిపాజిట్ అయినా దక్కుతుందా అని ఆయన ప్రశ్నించారు.

**- ఎమ్మెల్సీగా నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదు :**

బీటెక్ రవి ఎమ్మెల్సీగా ఉన్న హయంలో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ అన్నారు. గురువారం పులివెందులలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు మారుపేరు వైఎస్ కుటుంబం అన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారని చెబుతున్నారని, అలా చేసి ఉంటే నువ్వు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచే వాడివా అని ఆయన ప్రశ్నించారు. నువ్వు, మీ జిల్లా అధ్యక్షుడు వాసు ఇద్దరు కూడా బయట ఉండే వారిని అనవసరం ఏది పడితే అది మాట్లాడకుండా ప్రజలను తప్పుదోవ పట్టించకుండా ఇకనైనా రామగోపాల్‌రెడ్డి ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేయడం తగదని కౌన్సిలరు కిషోర్ అన్నారు.

## పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా



గాలివీడు, మే 04ప్రభాతవార్త:

మండలంలోని గాలివీడు అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో గాలివీడు కస్బా ఉర్దూ హైస్కూల్ ఆవరణలో పేద ముస్లిం పిల్లలకు గురువారం ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పులువురు ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రముఖులు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజు మాన్ కమిటీ వారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని తెలిపారు. వడుగులు చేయించుకోవడం వల్ల సైన్స్ పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. అనంతరం సుమారు 120 మంది పిల్లలకు ఖత్నా నిర్వహించారు. ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఖత్నా చేయించుకున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది

## జగనన్న కాలనీలు నమోదు మోదీ కాలనీలు

### - కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు



పోరుమామిళ్ళ రూరల్, మే 4ప్రభాతవార్త:

జగనన్న కాలనీలకు నరేంద్రమోదీ కాలనీలుగా పేరు మార్చాలని కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద దేశవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వసతి గృహం కల్పించాలని భారత ప్రధాని నరేంద్రమోదీ సంకల్పించారు. ఒక్కొక్క గృహానికి రూ.1,80,000 మంజూరు చేయబడుతుంది. ఇందులో ఒక లక్షా యాభై వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నేరుగా లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తుంది. మిగిలిన 30 వేల రూపాయలు కూడా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇవ్వబడుతుంది. ఇంతపెద్ద మొత్తంలో కేంద్రం ప్రజలందరికీ సహాయం చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి పేరుమార్చి జగనన్న కాలనీలు అని బోర్డులు వేసుకొని అసత్య ప్రచారం చేసుకుంటుంది. సొమ్ము కొరిది సోకు మరకొకరిది అన్న చందంగా ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారాలు మాని కేంద్రం ఇస్తున్నటువంటి సహాయ సహకారాలు పూర్తిగా ప్రజలకు తెలపవలసిన అవసరం ఎంతైనా ఉంది. జగనన్న కాలనీలకు మోదీ కాలనీలని పేరు పెట్టాలన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున ఉద్యమించి వాస్తవాలు ప్రజలకు తెలిపి ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ఎండగట్టవలసి వస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా కార్యదర్శి పీరయ్య, బిజెపి రైతు నాయకులు దంచిక శేఖర్, బాలకృష్ణ, జగన్‌లు పాల్గొన్నారు.

## అంగన్వాడిలకు చేయూతను అందించిన మేడా విజయశేఖర్‌రెడ్డి

నందలూరు, మే 4 ప్రభాతవార్త



అంగన్వాడిల సమస్యలను బుధవారం పరిశీలించిన రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 24 గంటల్లోనే అంగన్వాడీల చుట్టూ ముళ్లపొదళ్లను జెసిబితో తొలగించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా ఈ అంగన్వాడి సమస్యలు మండలంలో అన్నిశాఖల అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక ఏమిచేయాలో తోచని ఉన్న సమయంలో మేడా విజయశేఖర్‌రెడ్డి స్పందించి ఈ సహాయం చేయడంతో అంగన్వాడి సెంటర్ల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చిట్వేలిలో వైభవంగా గంగమ్మ జాతర

### అమ్మవారిని దర్శించుకొన్న అశేష భక్తులు: పటిష్ట భద్రతగావించిన ఎస్ఐ



చిట్వేలి, మే 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చిట్వేలి గ్రామంలో గురువారం గంగమ్మ జాతర గ్రామ పెద్దలు, యువత సహకారంతో పోలీసుశాఖ వారి సమన్వయంతో వైభవంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం ప్రారంభమైన ఈ జాతర మహోత్సవం గురువారంతో ప్రశాంతంగా ముగిసింది. మండల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు జాతరకు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. కొంతమంది దాతలు మజ్జిగ, భోజనాలను పెద్దఎత్తున పంపిణీ చేశారు. సాయంత్రం గొప్పగా అలంకరించుకుని పదుల సంఖ్యలో పందారపు బండ్లు చేసిన సందడి అందరిని ఆకట్టుకొంది. ప్రధాన రహదారులు, పలు వ్యాపార సముదాయాలతో సందడి చేశాయి. ఎలాంటి అవాంఛణీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ తమ సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు గావించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, మండల బిజెపి అధ్యక్షులు ఆకేపాటి వెంకటరెడ్డి, సుబ్బరాయుడు, రమణయ్య, సిఐ విశ్వనాథ్‌రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.

## సచివాలయ సిబ్బందితో డిఎల్‌డిఓ సమీక్ష



చిట్వేలి, మే 4 ప్రభాతవార్త

చిట్వేలి స్థానిక సభాభవనంలో గురువారం డిఎల్‌డిఓ నరసింహామూర్తి మండలంలోని అన్ని సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్‌కార్డు పొందేందుకు కావాల్సిన జనన ధృవపత్రాన్ని గ్రామ కార్యదర్శులు తక్షణమే అందించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాల అమల తీరును, పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి, ఇఓపిఆర్‌డి రమణయ్య, పిఆర్ ఎఇ ఆంజనేయప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు

పోరుమామిళ్ళ రూరల్, మే 4ప్రభాతవార్త:



మండలంలోని కాలువ కట్ట ప్రధాన రహదారిపై బైక్ అదుపు తప్పి వ్యక్తితలకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అక్కల్‌రెడ్డిపల్లె గ్రామానికి చెందిన రామయ్య పోరుమామిళ్ళ నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రదాన రహదారిపై బైకు అదుపు తప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన కమీషనరు

పులివెందుల రూరల్, మే 4, ప్రభాతవార్త :



పులివెందులలోని నగరిగుట్ట, బాకరాపురం, జయమ్మ కాలనీల్లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లను మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ 72రకాల మందులు, అన్నిరకాల రక్తపరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. కావున ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి



ఒబులవారిపల్లె, మే 4, ప్రభాతవార్త:

ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. విద్య, వైద్య, విద్యుత్తు, నిరుద్యోగం, మంచినీటి సమస్య తదితర సమస్యలపై శాఖాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. అంతేకాకుండా జగనన్న అందిస్తున్న ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, ఏపీటూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, ఓబులవారిపల్లె సర్పంచ్ నూకా జయపాల్‌రెడ్డి, ఎండీవో విజయరావు, రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, డ్వాక్రా మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 35 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం వితరణ

### - సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య

బద్వేలు అర్బన్, మే 04 ప్రభాతవార్త :



బద్వేలు ప్రాంతంలో వెనుకబడిన నిరుపేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో కృషి చేస్తున్నామని సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య అన్నారు. గురువారం సాయిబాబా ఛారిటబుల్‌ట్రస్ట్, షిరిడి వారి ఆర్థిక సహాయంతో సంఘమిత్ర సంస్థ వారు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సాయి బాబా నగర్‌లో నివాసం ఉంటున్న 35 నిరుపేద కుటుంబాలకు బియ్యం, కంది బేడలు, చెక్కర, ఆయిల్ ప్యాకెట్లతో పాటు పలు రకాల నిత్యావసర సరుకులను సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు సాయి బాబా చారిటబుల్ ట్రస్ట్, షిరిడి వారి ఆర్థిక సహాయంతో అవసరమైన నిత్యావసర సరుకులు, బియ్యం పేద ప్రజలకు అందజేయడం సంతోషకరం అన్నారు. నిరుపేద ప్రజలు అను నిత్యం కూలీ నాలీ చేసుకుంటూ చాలీ చాలని దినసరి కూలీలతో పూట గడుపుకోవడానికే కష్టతరంగా ఉందని, ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినా వారికి ఆసుపత్రిలో చూపించుకునే స్థోమత కూడా లేనివారు ఎంతో మంది ఉన్నారన్నారు. తాము కూడా సంఘమిత్ర సంస్థ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడం కూడా జరిగిందని, రాబోవు రోజులలో పేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో తాము కృషి చేస్తామన్నారు. అనంతరం సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్స్ గోపిరెడ్డి, వసంత, సుధామణి, డైరెక్టర్ సుబ్బారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, సీపీఐ పార్టీ ఏరియా కార్యదర్శి బాల ఓబులు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని సాయి బాబా నగర్‌లో ఉన్నటువంటి నిరుపేద ప్రజలను గుర్తించి 35 కుటుంబాలకు సరుకులు, బియ్యం సహృదయంతో ముందుకొచ్చి వితరణ చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం పలువురి చేతుల మీదుగా పేద ప్రజలకు సరుకులు, బియ్యం అందజేశారు.

## నేడు లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్, మే 04 ప్రభాతవార్త :30

మండల పరిధిలోని కొంగలవీడు గ్రామం వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని క్లాస్-1 కాంట్రాక్టర్, శ్రీ సుధ కన్‌స్ట్రక్షన్స్ ఎ.వి.రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రకళావతి, ఆయకట్టు ప్రెసిడెంట్ అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, సివిల్ కాంట్రాక్టర్ ఎ.వి.రామచంద్రా రెడ్డి, రామసుబ్బా రెడ్డి మరియు గ్రామ ప్రజలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు విచ్చేసే భక్తాదులందరికీ కీ॥శే॥ అన్నపురెడ్డి కొండారెడ్డి, సతీమణి కీ॥శే॥ అన్నపురెడ్డి చెన్నమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## నిందితుని నుంచి 4 మోటారుబైకులు స్వాధీనం

రాజంపేట అర్బన్, మే 4 ప్రభాతవార్త



రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్ పరిధిలో చోరీకి గురైన 4 మోటారు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మోటారు బైకులో పోగొట్టుకున్న బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. గురువారం వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డిని చూసి ఎపి04బిఎల్ 7636 మోటారుబైకుపై వెళుతున్న వ్యక్తి వేగంగా పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు వెంటనే పట్టుకొని విచారించారు. విచారణలో నిందితుడు లవిడి చంద్రశేఖర్‌రాజు ఎపి04ఎఎం 9129 ఫ్యాషన్‌ప్రో, యమహా ఆర్ఎక్స్ 100, ఎఐఎ0301, ఎపి04ఎన్ 1760 ఫ్యాషన్ ప్లస్ మోటారు బైకులను నిందితున్ని నుంచి స్వాధీనం చేసుకున్నట్లు రాజంపేట అర్బన్ సిఐ నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిందితున్ని రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిందితుడు కొలిమివీధిలో నివాసం ఉంటున్నట్లు పేర్కొన్నారు.

## పించనర్లు తమ అకౌంట్ కెవైసి చేయించుకోవాలి

### పింఛనర్ల అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య



నందలూరు, మే 4 ప్రభాతవార్త

నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజంపేట తాలూకు పింఛనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛనర్ల సంఘం సభ్యులు రాజంపేట ట్రెజరి ఆఫీసు నందు ప్రతిఒక్కరు ఈ-కెవైసిని సాధ్యమైనంత త్వరగా చేయించుకోవాలని ట్రెజరి అధికారులు తెలియజేశారని అన్నారు. ఆధార్‌కార్డుతో లింక్ అయిన మొబైల్‌ఫోన్ తీసుకొని పెన్షన్‌దారులు ట్రెజరిలో కాని, ఇతర కంప్యూటర్ల సెంటర్‌లో కాని పూర్తి చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కెవి కృష్ణయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సిఐ కిరాతకంగా కొట్టినట్లు బాధితుడు ఆరోపణ

రైల్వేకోడూరు రూరల్, మే 4 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె గ్రామ సమీపంలో మామిడి తోటలో కాపలా ఉంటున్న కంబాల వెంకటరమణ అనే బాధితుని గత రాత్రి ఆ ప్రాంతంలో సారా ఎవరు కాంచుతున్నారో చెప్పాలని లేకుంటే నీ అంతు తేలుస్తానని సిఐతో పాటు మరొక పోలీసు లాఠీతో చావబాదినట్లు బాధితుడు, బంధువులు విలేకరుల వద్ద వాపోయారు. తమకు తెలియదు ముర్రో అని బాధితులు చెబుతుంటే మద్యం మత్తులో ఊగి కొట్టారని బాధితుడు కన్నీటిపర్యంతమయ్యాడు. దీనిపై స్థానిక పోలీసులకు బాధితుడితో పాటు బంధువులు ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు బంధువులు ఆవేదనతో తెలిపారు.

## ప్రభుత్వ స్థల ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### - ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్న తహశీల్దార్

గాలివీడు, మే 4ప్రభాతవార్త:



మండలంలోని గోరాన్‌చెరువు పంచాయతీ గేటు సమీపంలో గాలివీడు-రాయచోటి ప్రధాన రహదారిలో ఉర్దూ హై స్కూల్‌కు పక్కన ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలంపై ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుదారుని కథనం మేరకు సర్వే నెంబర్ 945/1లో 5 సెంట్లు, 945/4లో 2 సెంట్లు ప్రభుత్వ భూమిని స్థానిక వ్యక్తి ఆక్రమించి ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భూమిని సదరు వ్యక్తి గతంలో ఆక్రమణకు ప్రయత్నించగా స్థానిక ప్రజలు అడ్డుకుని అప్పటి తహశీల్దార్ సర్వే చేయించి ఆ భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించి ఆస్థలంలో సూచిన బోర్డులు ఏర్పాటు చేశారని తెలిపారు. రెవెన్యూ వారు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను తొలగించి భవన నిర్మాణాలను తిరిగి చేపట్టారని ఆరోపించారు. విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ యంత్రాంగం పోలీసుల సహాయంతో ప్రభుత్వ భూమిని పరిశీలించి నిర్మాణాలను అడ్డుకున్నారు. తహశీల్దార్ వెంట ఆర్. బాలాజీ, విఆర్వో రవీంద్రనాథ్‌రెడ్డి, సర్వేయర్ రవికుమార్ ఉన్నారు.

## మాజీ కౌన్సిలర్ అబ్రహాం సేవలు అభినందనీయం

### - ఆర్యవైశ్య ప్రముఖులు ముచ్చర్ల సత్యనారాయణ



బద్వేలు అర్బన్, మే 04 ప్రభాతవార్త :

మున్సిపాలిటీలోని 12వ వార్డు మాజీ కౌన్సిలర్ సమ్మెట అబ్రహాం సేవలు అభినందనీయం అని శ్రీ సత్యనారాయణ శిల్క్ హౌస్ యజమాని ముచ్చర్ల సత్యనారాయణ, కెఎస్ఆర్ ఆయిల్ ట్రేడర్స్ యజమాని కొలిశెట్టి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద టీడీపి సీనియర్ నాయకులు సమ్మెట అబ్రహాం సహకారంతో ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన సుకుమార్, దినేష్ లు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా 12వ వార్డులో సమ్మెట అబ్రహాం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో వార్డులో అనేక సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేసి వార్డులో అనేక రకాలుగా మౌళిక వసతులు, అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ అనేక రకాలుగా ఇబ్బందుల్లో ఉన్నవారికి చేయూతనిచ్చే లక్ష్యంతో కూడా వారు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయం అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని అబ్రహాం ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ సమ్మెట అబ్రహాం మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వేసవి కాలం ప్రారంభం నుండే ప్రతి రోజూ మైదుకూరు, సిద్ధవటం రోడ్‌లలో ఉదయం నుండి సాయంత్రం వరకూ ప్రజలకు చల్లని నీరు ఇవ్వడమే కాకుండా ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మధ్యాహ్న సమయంలో దాతల సహకారంతో మజ్జిగ కూడా ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ఉరిమి నాగేంద్ర, చెక్కా అనిల్, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యం, నేలపాటి బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.